క్లుప్తంగా

శబరిమలకు అయ్యప్ప మాలధారులు

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడులో 40 రోజులుగా అయ్యప్పమాల ధరించి నిష్ఠతో పూజలు చేసిన అయ్యప్పలు శుక్రవారం శబరిమలకు బయలుదేరారు. ఉదయాన్నే అయ్యప్ప మాలదారులను గ్రామంలో ఊరేగించి జలపాలేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. గురుస్వామి ఉమాపతిశాస్త్రి అయ్యప్ప పడి పూజలు చేసి మాలధారులకు ఇరుముడి తలపై ఉంచారు.

కొండవీడురోడ్డుకు మార్జిన్‌లు ఏర్పాటు

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు నుంచి కొండవీడు వెళ్లే రోడ్డు పనులు శరవేగంగా చేస్తున్నారు. కాగా వాటికి సంబంధించి రోడ్డుకు ఇరువైపులా మార్జిన్‌ల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులకు సంబంధించి మిషన్ ద్వారా సిబ్బంది శుక్రవారం జీబ్రా గీతల ఏర్పాటు పనులు నిర్వహిస్తున్నారు. త్వరలో ఈ రోడ్డు ఉపయోగంలోకి రానుంది.

వైభవంగా గోదారంగనాథ స్వామికి పూజలు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గీతామందిరంలో గోదారంగనాథస్వామికి శుక్రవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను ఆర్యవైశ్యసంఘు పెద్దలు పర్యవేక్షించారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

తాడేపల్లిరూరల్: అదృశ్యమైన కందుల పిచ్చయ్య మృతదేహం శుక్రవారం గుర్తించారు. తాడేపల్లిపోలీసులు తెలిపిన వివరాలు.. మంగళగిరి పట్టణ పరిధిలో మైలార్ నగర్‌లో నివాసముండే కందుల పిచ్చయ్య(70) కనిపించడం లేదంటూ అతని కుమారుడు కందుల దుర్గారావు ఫిర్యాదు చేశాడు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రకాశం బ్యారేజ్ దిగువ ప్రాంతంలో యాప్రాన్ సమీపంలో ఉన్న నీటిలో మృతదేహం ఉందని సమాచారం రావడంతో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పిచ్చయ్యగా గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతక్కి గ్రంథాలయానికి స్టడీ మెటీరియల్

తాడేపల్లిరూరల్: నూతక్కి శాఖా గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం గ్రూప్-1,2 పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉందని గ్రంథపాలకుడు ఎస్. నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు పర్సన్ ఇన్‌చార్జి, జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు స్టడీమెటీరియల్స్ అందజేశారని చెప్పారు. పుస్తకాలలో హైటెక్ విజయ రహస్యం, జనరల్ నాలెడ్జి, సైన్స్ అండ్ టెక్నాలజి, ఏపీపీఎస్సీ, గ్రూప్ - 1 పేపర్లు, ఎస్ఎస్‌ఓ మ్యాథ్స్, భారత రాజకీయ వ్యవస్థ, మ్యాథ్స్, అర్థమెటిక్స్, ఆర్ఆర్‌బీ నాన్ టెక్నికల్, జనరల్ సైన్స్, వెర్బల్ మరియు నాన్ వెర్బల్, రీనజింగ్ బుక్స్ మొదలైనవి అందుబాటులో ఉన్నాయని, పరీక్షలకు హాజరయ్యే వారు, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

ఏపీ బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆనంద్‌బాబు



దుగ్గిరాల(తాడేపల్లిరూరల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం దుగ్గిరాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శృంగారపురం గ్రామానికి చెందిన ఉప్పాల ఆనంద్‌బాబు నియమితులయ్యారు. శుక్రవారం నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘాన్ని విస్తృతంగా బలోపేతం చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ కాగితాల స్వామి గౌడ్, మహిళా విభాగం దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాది నాగదుర్గ, ఆలా శివాజీ, ధనుంజయ్, ఉయ్యూరు రాజేశ్వరి, లక్ష్మి, మాది వెంకటేశ్వరరావు, డి.సునీత పాల్గొన్నారు.

చెత్తా చెదారం తొలగింపు

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ పశువుల హాస్పిటల్ బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జి కింద పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని సిబ్బంది శుక్రవారం తొలగించారు. కమిషనర్ నిర్మల్ కుమార్ ఆదేశాల మేరకు తొలగిస్తున్నట్లు సెక్రటరి శ్రీనివాసరావు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

తాడికొండ: ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో ఎస్సీ వర్గీకరణ పేరుతో జనవరి 6న నిర్వహించ తలపెట్టిన ఉద్యమానికి అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. తుళ్లూరు పీహెచ్‌సీ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఎం.వెంకటేశ్వరరావు, ఎం.హృదయరాజు, టి.ఏసుపాదం, పి.రాజారావు, డి.బాబు, పి.థామస్, జ్యోతి, శ్యామల, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



దాన్‌బాస్కో స్కూల్‌లో ఆటల పోటీలను పరిశీలిస్తున్న ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్ తదితరులు



మంగళగిరి సీకే హైస్కూల్‌లో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

తాడేపల్లిరూరల్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళగిరి పట్టణ పరిధిలోని సీకే హైస్కూల్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను శుక్రవారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త గంజి చిరంజీవి పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహించడం భారతదేశంలోనే మొదటి రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ ఉంటుందని, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు యువతీ యువకుల్లో దాగిన వున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు నిర్వహించడం వలన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో మంది క్రీడాకారులు ఆడేందుకు అవకాశముంటుందని అన్నారు. ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్ ఎర్రబాలెం డాన్ బాస్కో స్కూల్‌లో నిర్వహిస్తున్న ఆటల పోటీలను పరిశీలించారు. అప్పటికప్పుడు ఎవరైనా క్రీడలు ఆడేందుకు వస్తే వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, సెక్రటరి శ్రీనివాసరావు, కార్పొరేషన్ అధికారులు, వైఎస్సార్ సీపీ మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, బూత్ కో ఆర్డినేటర్ మాలిక్, పార్టీ నాయకులు గుండాల మధు, శివారెడ్డి, ఒమ్మి సాంబిరెడ్డి, జింకా మహేష్, యర్రాకుల సురేష్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో.....

దుగ్గిరాల మండల పరిధిలోని 18 సచివాలయ పరిధిలో కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. పలుచోట్ల ఎంపీడీఓ వీరయ్య పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. మహిళలు బ్యాడ్మింటన్, కబడ్డీ ఆడేందుకు ముందుకు రావడంతో వారిని ఎంపీడీఓ అభినందించారు.



మంగళగిరి సీకే హైస్కూల్‌లో క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు

పవర్ లిఫ్టింగ్‌లో షబీనాకు బంగారు పతకం

తాడేపల్లిరూరల్: ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో తెనాలికి చెందిన షేక్ షబీన బంగారు పతకం సాధించినట్లు అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ సంధాని శుక్రవారం తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో ఈనెల 27వ తేదీ నుంచి 29 వరకు నిర్వహించిన ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో షబీన సబ్ జూనియర్ విభాగంలో 84 కేజీల కేటరిగీలో స్కోడ్ 170 కేజీలో సిల్వర్ మెడల్, బెంచ్ ప్రెస్ 77.5 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్, డెడ్ లిఫ్ట్ 167.5 బరువు ఎత్తి నేషనల్ రికార్డు నెలకొల్పి గోల్డ్‌మెడల్ ఓవరాల్ 415 కిలోలతో బంగారు పతకం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా షబీనను సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి సకల కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది ప్రభాకర్, కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, సీనియర్ లిఫ్టర్ కొమ్మాల విజయభాస్కర్, సీనియర్ పవర్ లిఫ్టర్ బి.ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.



ఇండోర్‌లో ఫెడరేషన్ కప్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన షేక్ షబీన

రూ.28.50 లక్షల ఖరీదైన మొబైల్‌ఫోన్లు అప్పగింత

- వందమంది బాధితులకు ఊరట
- వివరాలు వెల్లడించిన ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్

నగరంపాలెం: చోరీకి గురైన మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని ప్రతి నెల్లో వంద మందికి పైగా అప్పగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ తెలిపారు. సుమారు రూ.28.50 లక్షలు ఖరీదైన వివిధ రకాల బ్రాండెడ్ కంపెనీ మొబైల్‌ఫోన్లను శుక్రవారం బాధితులకు జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) ఆవరణలోని సమావేశ మందిరంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారి సౌకర్యార్థం పోలీస్ వాట్సాప్ నంబర్ 8688831574 ను అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ నంబర్‌కు 'హాయ్' అని మేసేజ్ పంపిస్తే, ఇతర్రత్రా వివరాలను నమోదు చేసుకుంటారని చెప్పారు. తద్వారా ఫోన్‌ను గుర్తించేందుకు ఐటీ కోర్ నిమగ్నమవుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్కసారి పాగోట్టుకున్న సెల్‌ఫోన్లు పొరుగు రాష్ట్రాల్లో ఉన్నప్పటికి, వాటిని తీసుకొచ్చి బాధితులకు అప్పగిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ నంబర్ ప్రారంభించిన కొద్ది నెలల్లోనే మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు రూ.2.50 కోట్ల ఖరీదు చేసే బ్రాండెడ్ కంపెనీల మొబైల్‌ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. సీఈఐఆర్ పోర్టల్‌లోనూ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పోలీస్ వాట్సాప్ నంబర్, సీఈఐఆర్ పోర్టల్‌ను జిల్లా ప్రజలతోపాటు ఇతర్రత్రా జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. రోజుల వ్యవధిలో మొబైల్ ఫోన్ పోయిందని, వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే సెల్‌ఫోన్‌ను గుర్తించి అప్పగించడం ఆనందంగా ఉందని బాధితుల్లో ఒకరూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐటీ కోర్ టీం నోడల్ అధికారిణి, జిల్లా ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ, ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు, డీఎస్పీలు బాలసుందరరావు(ట్రాఫిక్), రత్నస్వామి(ఎస్‌బీ), ఎస్‌బీ సీఐ ఎస్‌వీ రాజశేఖర్ రెడ్డి, ఐటీ కోర్ ఏఎస్ఐ రాందాస్‌రెడ్డి, సిబ్బంది కరిముల్లా, రమేష్ పాల్గొన్నారు.



మొబైల్‌ఫోన్ అప్పగిస్తున్న జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్, చిత్రంలో ఏఎస్పీలు సుప్రజ, శ్రీనివాసరావు

ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన వెంకటసుబ్బారెడ్డికి అభినందన

జిల్లా పోలీస్ కంట్రోల్ రూంలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్(పీసీ నంబర్ 5429) ఎన్.వెంకటసుబ్బారెడ్డి ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన వెంకటసుబ్బారెడ్డిని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీలు కె.సుప్రజ (పరిపాలన), శ్రీనివాసరావు (ఎల్/ఓ), ఎ.శ్రీనివాసరావు (క్రైం), కె.కోటేశ్వరరావు (ఏఆర్), ఎస్‌బీ డీఎస్పీ రత్నస్వామి, సీఐలు శివప్రసాద్ (కంట్రోల్ రూం), ఎస్‌వీ.రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు (ఎస్‌బీ), ఎస్పీ సీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో ముగిసిన సద్ది వితరణ

కొరిటిపాడు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు గత 45 రోజుల నుంచి నిర్విఘ్నంగా కొనసాగిన సద్ది వితరణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శరణు ఘోషతో మిర్చి యార్డు ప్రాంగణం మార్మోగింది. గణపతి హోమం, అయ్యప్ప నామ సంకీర్తనలతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంతో భక్తి భావం వెల్లి విరిసింది. సద్ది వితరణ ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమంలో సేవ చేసిన వారికి శాసన మండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో వస్త్ర దానంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ అత్యంత వైభవోపేతంగా పడిపూజ, నిత్య సద్ది వితరణ కొనసాగించి, సమాజ హితాన్ని కాంక్షించిన దేవస్థానం కమిటీ, మిర్చి ఫ్యామిలీని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం ఆలయ కమిటీ నిర్వాహకులు, మిర్చి ఫ్యామిలీ మెంబర్స్ కొత్తపల్లి శివసాంబిరెడ్డి, కోటా సాంబశివరావు, కుర్రి సాంబిరెడ్డి, కొత్తూరి సుధాకర్, లేళ్ల పెద్ద అప్పిరెడ్డి, యలమంచిలి పుల్లారావు, వి.జి.టి.నారాయణరావు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, పాదిలి శ్రీనివాసరావు, గోపు శ్రీనివాసరెడ్డి, కార్మిక నేత ఎం.శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి వెంకట రమేష్‌కుమార్, డొంకెన బలరాం పాల్గొన్నారు.



సద్ది స్వీకరిస్తున్న మాలధారులు

మాదక ద్రవ్యం కేసులో విచారణ పూర్తి

నగరంపాలెం: 'మాదక ద్రవ్యం' కేసులో వచ్చిన ఆరోపణల దృష్ట్యా త్వరలో వేటుపడనుంది. ఇప్పటికే ఎస్ఐ, కానిస్టేబుల్‌ను వీఆర్‌కు పంపించగా, సదరు పోలీస్ అధికారిని జిల్లా పోలీస్ కార్యాలయం(డీపీఓ)లో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం విదితమే.. వివరాలు.. తూర్పు సబ్ డివిజన్‌లోని ఓ పోలీస్‌స్టేషన్ (పీఎస్) పరిధిలో రెండు వారాల క్రితం ఎండీఎం డ్రగ్‌తో ఉన్న ఓ కుర్రాడ్ని ఎస్ఈబీ (సెబ్) పోలీసులు చాకచాక్యంగా పట్టుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అతడిని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. దీంతో అతన్ని ఫోన్ కాల్ డేటా ఆధారంగా చేసుకుని పలువురిని విచారించారు. ఈ విచారణలో సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో స్టేషన్ అధికారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఎస్ఐ, కానిస్టేబుల్‌ను వీఆర్‌కు పంపించారు. దీంతో సదరు పోలీస్ అధికారితోపాటు పలువురిపై విచారణకు గుంటూరు రేంజ్ ఐజీ జి.పాలరాజు ఆదేశించారు. ఈ క్రమంలో ఏఎస్పీ(ఎల్/ఓ) శ్రీనివాసరావుతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అయితే విచారణ పూర్తికావడంతో నివేదికను జిల్లా పోలీస్ అధికారికి నివేదిక (రిపోర్ట్)ను అందజేసినట్లు సమాచారం.

డీఆర్‌ఎం కార్యాలయంలో సువిధ కేంద్రం ప్రారంభం

నూతన విభాగాన్ని పరిశీలించిన డీఆర్‌ఎం రామకృష్ణ

లక్ష్మీపురం: గుంటూరు రైల్వే డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి సువిధ కేంద్రం ఎంతో ఉపయోగమని డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పట్టాభిపురంలోని డివిజన్ కార్యాలయంలో నూతనంగా సువిధ కేంద్రాన్ని డీఆర్‌ఎం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నూతన సిబ్బంది, పెన్షనర్ల ఫిర్యాదులను దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలు ఉంటుందని పేర్కొన్నారు. సువిధ కేంద్రం ఏర్పాటుకు డివిజన్ సీనియర్ డిపిఓ షేక్ షాహబాజ్ హానూర్ కృషి అభినందనీయం అని చెప్పారు. ఫిర్యాదుల పరిష్కారానికి వీలుగా గడువు నిర్ణయించాలని సూచించారు. డివిజన్‌లోని ప్రధానమైన అంశాలను డిజిటల్, ప్రచారాని అవసరమయ్యే ఇతర కార్యక్రమాలను ప్రదర్శించడానికి కార్యాలయ ప్రాంగణంలో పోస్టర్లు, ప్రదర్శనలకు బదులుగా త్వరలో 4 టీవీ డిజిటల్ స్క్రీన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల జరిగిన పెన్షన్ అదాలత్‌లో రిటైర్డ్ సిబ్బందికి వాట్సాప్ గ్రూప్, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ నంబర్‌ను తీసుకొచ్చినందుకు వ్యక్తిగత శాఖను డీఆర్‌ఎం అభినందించారు. సెలవు రికార్డు డిజిటలైజేషన్‌ను దాదాపుగా పూర్తి చేసినందుకు ఆర్‌పీఎఫ్ శాఖను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ డీపీఓ షేక్ షాహబాజ్ హానూర్, ఏడీఆర్‌ఎం సైమాన్, వివిధ విభాగాల అధికారులు ప్రభాకర్‌రాజు, జె.వి.అనూష, అమూల్య బి.రాజ్, బి.లక్ష్మణ్, దినేష్ రెడ్డి, కె.కమలాకర్, హర్షప్రసాద్ పాల్గొన్నారు.



సీనియర్ డీపీఓ షేక్ షాహబాజ్ హానూర్‌ను అభినందిస్తున్న డీఆర్‌ఎం రామకృష్ణ

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

గుంటూరు మెడికల్: కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు వైద్య కళాశాల ఆవరణలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు ఉద్యోగులందరికీ నూతన పీఆర్సీ 2020 స్కేల్స్ వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులలో ఆనందాన్ని, వారి కుటుంబ సభ్యుల్లో నూతన వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.వి.ఎస్. శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాద్రి, జిల్లా ఉపాధ్యక్షుడు రవి కుమార్, నగరశాఖ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, ఓపీఎస్ సాధన సమితి డెప్యూటీ కో-ఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాంద్‌బాషా

బేకింగ్ పదార్థాల తయారీపై అవగాహన

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం బేకింగ్ పదార్థాలైన కేక్‌లు, బ్రెడ్లు, బిస్కెట్ల తయారీపైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలోల వర్సిటీలోని పలు విభాగాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని వివిధ రకాల కేకులు, బ్రెడ్లు, బిస్కెట్లను తయారు చేశారు. ఈ సందర్భంగా మహిళా డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కె.రూతు రమ్య మాట్లాడుతూ విద్యార్థులు బేకింగ్ ఆహార పదార్థాల తయారీలో మెలకువలు నేర్చుకోవాలన్నారు. రానున్న కాలంలో బేకింగ్ ఆహార పదార్థాలకు మరింత గిరాకీ పెరుగుతుందని అన్నారు. ఫుడ్ టెక్నాలజీ విభాగ అచార్యురాలు డాక్టర్ హేమమాలిని, మహిళా డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కె.రూతు రమ్య, పూర్వ విద్యార్థుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని, బీఈఎస్ ఆచార్యులు కోనేరు శిరీష, సీఎస్ఐటీ ఆచార్యురాలు ప్రవీణ నూతక్కి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం మొజిటో మాజిక్ కప్ కేక్ తయారు చేసిన దీప్తి చంద్రిక, బి.ఆదిత్యలకు ప్రథమ బహుమతి, గ్రేప్ కేక్ తయారు చేసిన సీఎస్ఐటీ విద్యార్థి ఎం. విజయశ్రీ వర్ణ, సీఎస్ఈ విద్యార్థిని పి.కీర్తిలకు ద్వితీయ బహుమతి, సీఎస్ఐటీ విద్యార్థి యు.అపర్ణ, సీఏఈ ఎస్కే, తన్వార్‌లకు తృతీయ బహుమతలను ప్రదానం చేశారు.



తయారు చేసిన బేకింగ్ పదార్థాలను ప్రదర్శిస్తున్న కేఎల్‌యూ విద్యార్థినులు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

తాడేపల్లిరూరల్: పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేఎల్‌యూ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.హనుమంతరావు అన్నారు. ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో చిల్లచెట్లను వర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన మురుగు నిల్వ ఉండి వాటిపై దోమలకు ఆవాసాలు ఏర్పడతాయని, తద్వారా ప్రమాదకరమైన జ్వరాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ వి. జోనితిన్ మాట్లాడారు. పి.సురేష్, వి.జి.కృష్ణమూర్తి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

దేశంలో సగరులను ఒకే పేరుతో పిలవాలి

ట్రస్ట్ నేషనల్ కో ఆర్డినేటర్ హరీష్ చౌహాన్



తాడేపల్లిరూరల్: భారతదేశంలో వివిధ పేర్లతో పిలువబడుతున్న సగరులను సంఘటితం చేసి సగరులను, సగర భగీరథ అనే ఒకే పేరుతో పిలవాలని ట్రస్ట్ నేషనల్ కో ఆర్డినేటర్ హరీష్ చౌహాన్ అన్నారు. ఢిల్లీలో ఫిబ్రవరి 29వ తేదీన శ్రీ సగర భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సగరుల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన భగీరథ జన్ కళ్యాణ్ బస్సు యాత్ర శుక్రవారం మంగళగిరి గంగా భగీరథ సగర కమ్యూనిటీ హాల్ వద్దకు చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ నేషనల్ కో ఆర్డినేటర్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో సుమారు 20 కోట్ల మంది ఉన్న సగరులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిపోయారన్నారు. వివిధ రాష్ట్రాలలో సగరులను రకరకాల పేర్లతో పిలువబడుతున్నారని, సగరులను ఒకే పేరుతో పిలవాలని ఢిల్లీల్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలోని సగరులను ఒక తాటిపైకి తెచ్చేందుకు సెప్టెంబర్ 27న ఢిల్లీలో బస్సుయాత్ర ప్రారంభించి, అన్ని రాష్ట్రాలు యాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. 11 మంది బృందంతో నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఫిబ్రవరి 10వ తేదీతో పూర్తి చేసి, 29వ తేదీన ఢిల్లీలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నాయకులు జుూటు ఏడుకొండలు, కర్నాటి శివ సత్యనారాయణ, ధూపాటి రామకోటేశ్వరరావు, కలవకొల్లు వెంకయ్య, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, సంగళం ప్రసాద్, కగ్గా శ్రీనివాసరావు, గండికోట హేమ కుమార్ పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి

మేడికొండూరు: నియోజకవర్గంలో శనివారం నిర్వహించనున్న సామజిక సాధికార బసుుస్సు యాత్రను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత ఆధ్వర్యంలో నిర్వహించనున్న బస్సు యాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజి, సొసైటీ చైర్మన్ పి.జయరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కె.చెన్నయ్య, కోఆప్షన్ మెంబర్ చంటి బాజి, మన్నవ రాజేష్, ఉడతా ప్రభాకర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డీవీఎంసీ సభ్యుడిగా బుల్లా నియామకం

తాడేపల్లిరూరల్: తెనాలి డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యునిగా మంగళగిరి పట్టణం బాప్టిస్ట్ పేటకు చెందిన బుల్లా రాజారావును నియమిస్తూ తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుల్లా రాజారావు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలపై ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యేటట్లు, ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రభుత్వం నుంచి అందజేయాల్సిన నష్టపరిహారం సకాలంలో అందే విధంగా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.



సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు జిల్లా ప్రాజెక్టు ఎంపిక

గుంటూరు ఎడ్యుకేషన్: సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు గుంటూరు జిల్లా టీం ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ శుక్రవారం తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లాలో ఈనెల 28, 29వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు చెప్పారు. మంగళగిరిలోని సీకేజీఆర్‌సీ పాఠశాలకు చెందిన విద్యార్థులు మహాలక్ష్మి, ఎస్.నాగచైతన్య తయారు చేసిన మల్టీపర్పస్ వీల్‌చైర్ ప్రాజెక్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వివరించారు. విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ బి. టైటాస్‌ను ఆమె అభినందించారు. అభినందించిన వారిలో జిల్లా సైన్స్ అధికారి అడుసుమల్లి రవికుమార్ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఏర్పాటు చేస్తాం

తాడేపల్లిరూరల్: మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మంగళగిరి రూరల్ నేతన్న సర్కిల్ వద్ద కార్పొరేషన్ అధికారులు గతంలో జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆ జెండా కనిపించకపోవడంతో పలు కథనాలు ప్రచారం అయ్యాయి. ఈ ప్రచారాలను ఖండిస్తూ ఎంటీఎంసీ కమిషనర్ నిర్మల్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. నేతన్న సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా పోలేదని, చిరిగిపోవడంతో దానిని తాత్కాలికంగా తొలగించామని, త్వరలో కొత్త జాతీయ జెండాను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

పాత గుంటూరు: సంపత్ నగర్ శ్రీ రామనామక్షేత్రంలో 97వ శ్రీ రామకోటి మహోత్సవం, వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్షేత్రం గౌరవ అధ్యక్షులు పోలిశెట్టి హరిప్రసాద్, ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్ రావు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు క్రోసూరి మురళీ కృష్ణమాచార్యులు వరపూజ చేసి, మేళతాళాలతో ఉత్సవమూర్తుల్ని కల్యాణ వేదికకు చేర్చారు. విష్వక్సేనారాధనతో ప్రారంభించి మాంగల్య పూజ అనంతరం మంగళసూత్ర ధారణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీ రామదాసు కీర్తనల్ని చింతలపాటి రామమహేశ్వరి, ఇమ్మడి అంజనీదేవి ఆలపించారు. సాయంత్రం పోటీల్లో పాల్గొన్న బాలబాలికలకు బసవరాజు జయశంకర్ బహుమతులు ప్రదానం చేశారు. గరుడ వాహనంపై సీతారాముల కల్యాణమూర్తుల నగరోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. లీలాసుందరి మాట్లాడుతూ శనివారం ఉదయం సహస్ర నాగవల్లీ దళార్చన, సాయంత్రం నగరోత్సవం ఉంటాయని తెలిపారు. కార్యక్రమాల్ని కె. రామచంద్ర ప్రభు, కె.శాంతి భూషణ్, డాక్టర్ వి. రాఘవరావు పర్యవేక్షించారు.



సీతారాముల కల్యాణం